

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
పోలవరం(రంపచోడవరం)జిల్లా

శుక్రవారం,30 జనవరి 2026

8 పేజీలు


# కాకినాడకు 'లోకేశం'

## ప్రగతి పథంలో సరికొత్త ఆకాశం!



- నేడు జిల్లాలో మంత్రి నారా లోకేష్ సుడిగాలి పర్యటన..
- జనసంద్రం కానున్న తీర నగరం
- సర్పవరంలో స్టేడియం ప్రారంభం..
- జేఎన్‌టీయూలో ముఖాముఖి..
- అచ్చంపేటలో భారీ బహిరంగ సభ!



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

రాష్ట్ర విద్యా, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి, యువనేత నారా లోకేష్ పర్యటనతో కాకినాడ జిల్లాలో పండుగ వాతావరణం నెలకొంది.కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాతతొలిసారిగా జిల్లాకువస్తున్న మంత్రికి ఘనస్వాగతం పలికేందుకు యంత్రాంగం మరియు పార్టీ శ్రేణులు సర్వం సిద్ధం చేశాయి. కేవలం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవమే కాకుండా, భావిభారత పౌరులైన విద్యార్థులతో లోకేష్ జరపబోయే చర్చాకార్యక్రమంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**క్రీడాకారులకు వరం:** సర్పవరంలో నూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ క్రీడా స్టేడియంను మంత్రి లోకేష్ ప్రారంభించనున్నారు.

- తరువాయి 2లో..



## ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత



- పిడింగోయ్యి పంచాయతీలో సిసి రోడ్ల ప్రారంభోత్సవాలు, పనుల పురోగతి పరిశీలన
- రాజమహేంద్రవరం రూరల్ పరిధిలో రూ.1.60 కోట్ల అభివృద్ధి పనులు పురోగతిలో
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.గురువారంఉదయం రాజమహేంద్ర వరం రూరల్ నియోజకవర్గం పిడింగోయ్యి గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పిడింగోయ్యి పంచాయితీ ఎస్‌విజి మార్కెట్ వద్ద రూ.9లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను శాసనసభ్యులు ప్రారంభించారు. అలాగే పిడింగోయ్యి పంచాయితీ పరిధిలోని కవలగొయ్యి గ్రామంలో రూ.75 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం పిడింగోయ్యి గ్రామంలో సంబంధిత శాఖ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్‌నిర్మాణ, అభివృద్ధి పనులను

- తరువాయి 2లో..

## స్వామివారి ప్రసాదంతో చెలగాటమాడితే.. కొండలరాయుడు ఊరుకోడు

పాత్రికేయులతో టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ

- లడ్డూ కల్తీ దొంగల పని అయిపోయింది..సిట్ ఉచ్చులో జగన్ రెడ్డి అండ్ కో!
- కాకినాడ ప్రెస్ మీట్‌లో నిప్పులు చెరిగిన జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** రాజకీయ అనుభవజ్ఞుడు, ప్రజల మనిషి, జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ గురువారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశం లో విరుచుకుపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఆయన అవగాహనతో మాట్లాడిన తీరు చూస్తుంటే.. భక్తుల మనోభావాలతో ఆడుకున్న వైకాపా నేతల గుండెల్లో వణుకు పుట్టడం ఖాయం. కాకినాడ టీడీపీ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వాస్తవాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,మాజీచైర్మన్‌అప్పలరాజు కూడా ఉన్నారు.

**పాలు లేకుండా నెయ్యి ఎలా వచ్చింది సామీ?**

నెహ్రూ చాలా సరళంగా ఒక లాజిక్ అడిగారు.. అదే



ఇప్పుడు వైకాపా నేతలకు మింగుడు పడటం లేదు.

**మాయా లోకం:** "అరవై లక్షల లీటర్ల నెయ్యి వాడారు కదా.. మరి దానికి సరిపడా పాలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఒక్క లీటర్ పాలు కూడా సేకరించకుండా నెయ్యి ఎలాపుట్టించారు?" అని ఆయన ప్రశ్నించారు. ఇది అక్షరాలా స్వామివారిని,

- తరువాయి 2లో..

## పౌర సేవల్లో పారదర్శకతే లక్ష్యం




- ఇంచార్జి కలెక్టర్ వై.మేఘా స్వరూప్
- వైద్య ఆరోగ్య శాఖలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు 3వ స్థానం
- వాట్సాప్ గవర్నెన్స్‌పైప్రజల్లో అవగాహన పెంచాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాఖల పనితీరుపై సీఎస్ సమీక్ష

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ వై.మేఘా స్వరూప్ తెలిపారు. గురువారం సాయంత్రం అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ప్రగతిని, ప్రజల నుంచి వస్తున్న స్పందనను ఇంచార్జి కలెక్టర్ వివరించారు.వైద్యరంగంలో మెరుగైన ఫలితాలు జిల్లా వైద్యఆరోగ్యశాఖ పనితీరుపై ప్రజల్లోమంచి సానుకూలత వ్యక్తమవుతోందని మేఘా స్వరూప్ పేర్కొన్నారు. డాక్టర్ల లభ్యత,మందులపంపిణీ,ఉచిత సేవలు, ఆసుపత్రుల పరిశుభ్రత వంటి అంశాల్లో జిల్లా సగటున 74.3శాతం పాజిటివ్ పర్సెప్షన్ సాధించి, రాష్ట్రస్థాయిలో 3వస్థానంలో

- తరువాయి 2లో..

# కాకినాడకు 'లోకేశం'

మొదటిపేజి తరువాయి

**– గెట్ రెడీ ఫర్ ఫ్యూచర్:** జేఎన్‌టీయూ వేదికగా వేల సంఖ్యలో విద్యార్థులతో 'ముఖాముఖి' – ఐటీ, ఉపాధి అవకాశాలపై దిశానిర్దేశం.
– అంతిమ లక్ష్యం అభివృద్ధి: రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక జేఎన్‌టీయూ నూతన హాస్టల్ భవనాల ప్రారంభోత్సవం.
– శ్రేణుల్లో జోష్: విమానాశ్రయం నుండి నగరం వరకు భారీ బైక్ ర్యాలీ
– దారిపొడవునా ఘనస్వాగతం పలకనున్న కూటమి నేతలు.
– అచ్చంపేట గర్జన: కాకినాడ రూరల్ అచ్చంపేట జంక్షన్ వద్ద భారీ బహిరంగ సభ – ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్న యువనేత.

**అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ రాక!**
మంత్రి లోకేష్ పర్యటన ఉదయం విమానాశ్రయం నుంచి ప్రారంభమవుతుంది. అక్కడి నుండి రోడ్డు మార్గాన కాకినాడ చేరుకుంటారు. మార్గమధ్యంలో ప్రతి ప్రధాన కూడలి వద్ద పార్టీ కార్యకర్తలు గజమాలలతో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు.

**సర్పవరంలో స్టేడియం పండుగ:**
క్రీడలకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో సర్పవరంలో ఆధునిక వసతులతో నిర్మించిన స్టేడియంను మంత్రి లోకేష్ నేడు ప్రారంభించనున్నారు.స్థానిక క్రీడాకారుల చిరకాల వాంఛ అయిన ఈ స్టేడియం అందుబాటులోకి రావడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇది యువతకు మెరుగైన శిక్షణ వేదికగా మారుతుందని క్రీడా సంఘాలు భావిస్తున్నాయి.

**విద్యార్థి లోకంతో ముఖాముఖి:**పర్యటనలో మరో కీలకమైన ఘట్టం జేఎన్‌టీయూలో విద్యార్థులతో సమావేశం. ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, రాబోయే రోజుల్లో కాకినాడను ఐటీ హబ్‌గా మార్చే ప్రణాళికలను ఆయన స్వయంగా విద్యార్థులకు వివరించనున్నారు. అనంతరం అక్కడ నిర్మించిన కొత్త హాస్టల్ భవనాలను ప్రారంభించి, విద్యార్థుల వసతి సౌకర్యాలను స్వయంగా పరిశీలిస్తారు.

**అచ్చంపేటలో జనసందోహం:**మధ్యాహ్నం అచ్చంపేట జంక్షన్‌వద్ద జరిగే భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.కాకినాడరూరల్ మరియు సిటీ నియోజక వర్గాల నుండి వేలాదిగా తరలివచ్చే ప్రజలను ఉద్దేశించి లోకేష్ ప్రసంగిస్తారు.సూపర్ సిక్స్ పథకాల అమలుపై ఆయన స్పష్టమైన హామీ ఇచ్చే అవకాశం ఉంది.

**సానా సతీష్ బాబు ప్రత్యేక శ్రద్ధ:** కాకినాడ ఎంపీ సానా సతీష్ బాబు ఈ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సర్పవరం స్టేడియం నుండి జేఎన్‌టీయూ మరియు అచ్చంపేట బహిరంగ సభ వరకు ప్రతి చోటా ఏర్పాట్లు పక్కాగా ఉండేలా ఆయన స్వయంగా పర్యవేక్షించారు. పర్యటన ఖరారైనప్పటి నుండి క్షేత్రస్థాయిలో ఉంటూ, అటు అధికారులతోనూ, ఇటు పార్టీ శ్రేణులతోనూ నిరంతరం సమన్వయం చేస్తున్నారు. ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు మరియు భద్రతా అంశాలను పర్యవేక్షించి, ఏర్పాట్లను పరుగులు పెట్టించారు.

**పర్యవేక్షణలో యంత్రాంగం:**జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్, ఎస్పీ బిందు మాధవ్ భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఇతర కీలక నేతలు పర్యటనను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు. యువనేత రాకతో కాకినాడ నగరం పసుపు తోరణాలు, ఫ్లెక్సీలతో సందడిగా మారింది.

# పౌర సేవల్లో పారదర్శకతే లక్ష్యం

మొదటిపేజి తరువాయి

నిలిచిందని వెల్లడించారు. భవిష్యత్తులోఈశాతాన్ని మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు.డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009 ద్వారా సేవలు పొందుతున్న వారి సంఖ్య పెరుగుతోందని కలెక్టర్ తెలిపారు.
– గత నెల రోజుల్లో: 7,079 మంది లబ్ధిదారులు.
– గత వారం రోజుల్లో: 2,730 మంది లబ్ధిదారులు.
ఈసేవలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు.
– సర్వేల పురోగతి
– కుటుంబ సర్వే: జిల్లాలోని 511 సచివాలయాల పరిధిలో 6.39లక్షల గృహాలకు గానూ, ఇప్పటివరకు 50,593 కుటుంబాల సర్వే పూర్తయింది.
–పి–4కార్యక్రమం:జిల్లాలో గుర్తించిన 67,801 బంగారు కుటుంబాలకు గానూ,27,322 కుటుంబాల కు2,699 మంది మార్గదర్శులను మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు.
–ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధి
పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ భూములు అందుబాటులో లేని చోట ప్రైవేటు వ్యక్తుల నుంచి భూసేకరణకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, సీపీవో ఎల్. అప్పలకొండ, డీఎంహెచ్ఓ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓదూరివారిపాలెం ఆంజనేయ స్వామికి లక్ష తమలపాకుల పూజ




పెరవలి, మేజర్ న్యూస్ : భీష్మ ఏకాదశి సందర్భంగా పెరవలి మండలం ముక్కామల గ్రామ శివారు ఓదూరివారిపాలెంలో జనవరి 29వ తేదీ గురువారం అభయఆంజనేయ స్వామి వారికి లక్ష తమలపాకుల పూజలు ఘనంగా జరిగాయి. ఓదూరి నరసింహస్వామి ధనలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల అనంతరం స్వామి వారి భక్తి గీతాలతో ఏకాహం భజన కార్యక్రమం మొదలైంది. ఈరోజు ఉదయం 6 గంటల నుండి రేపు ఉదయం 6 గంటల వరకు ఈ ఏకాహం భజన కార్యక్రమం ఉంటుందని తదుపరి స్వామివారి ప్రసాద వితరణతో ఆలయం వద్ద భీష్మ ఏకాదశి వేడుకలు ముగుస్తాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని కానుకలు సమర్పించుకున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ గుజ్జువారి వీధిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు భీష్మఏకాదశి, ఆలయ 48వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. గూటూరి సత్యనారాయణ మూర్తి, సుజాత దంపతులు కళ్యాణ కర్తలుగా పీటలు మీద కూర్చుని స్వామి వారి కళ్యాణాన్ని కనులపండువగా జరిపించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. ఉపాధ్యాయుల విజయకుమార్ శర్మ గారు పురోహితులుగా జరిగిన ఈ కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి కళ్యాణాన్ని తిలకించి తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ సంకురు పురుషోత్తం రెడ్డి చేశారు. కళ్యాణం ఏర్పాట్లను దువ్వి ఆదిరెడ్డి, అరుణ దంపతులు దగ్గరుండి పర్యవేక్షించారు. స్వామి వారి సేవలో ఆలయ కమిటీ తరించింది.

## ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

మొదటిపేజి తరువాయి

శాసనసభ్యులు పరిశీలించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాజమహేంద్రవరం రూరల్ మండలంలో అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని, అందులో భాగంగానే పిడింగొయ్యి పంచాయతీ నుండి మోరంపూడి వరకు సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరాన్ని బట్టి ఇతర అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గతంలో కూడా పిడింగొయ్యి పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పిడింగొయ్యి గ్రామంలోని మెయిన్ రోడ్డు వద్ద సంబంధిత శాఖ నిధులతో చేపట్టనున్న మరో సిసి రోడ్ నిర్మాణ పనులకు కూడా శాసనసభ్యులు శంకుస్థాపన చేశారు.

ప్రస్తుతం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలో మొత్తం రూ.1 కోటి 60 లక్షల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో ఈ కార్యక్రమంలో రూరల్ మండల నాయకులు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, వాసిరెడ్డి బాబి, డి.ఈ సత్యనారాయణ, కార్పొరేషన్ మరియు రైల్వే శాఖ అధికారులు తదితరులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి ప్రసాదంతో చెలగాటమాడితే.. కొండలరాయుడు ఊరుకోడు

మొదటిపేజి తరువాయి

భక్తులను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు.

**దోషులందరికీ శిక్ష తప్పదు:** అప్పటి ఈఓ ధర్మారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి నుంచి మొదలుపెట్టి.. పులివెందుల ఎమ్మెల్యే వరకు అందరినీ సిట్ శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే 30 మందిని సిట్ దోషులుగా తేల్చిందని నెహ్రూ గుర్తుచేశారు.

**జగన్‌ను స్వామివారే అణగదొక్కారు!**
గత ప్రభుత్వ పాలనలో హిందూ ధర్మాన్ని ఎంతలా హింసించారో ప్రజలందరికీ తెలుసని నెహ్రూ ఆవేదన వ్యక్తం చేశారు. "పులివెందుల ఎమ్మెల్యే నాకంటే చాలా జూనియర్. ఆయనకు దైవభక్తి లేదు, అందుకే అడ్డగోలుగా వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఆ పాపమే ఇప్పుడు ఆయన్ని చుట్టుముట్టింది. వెంకన్న సాక్షిగా జగన్‌ను దేవుడే అణగదొక్కారు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

భక్తులు తిరగబడితే తట్టుకోలేరు!
ప్రసాదం అపవిత్రం కాలేదని బుకాయిస్తున్న వారిపై నెహ్రూ నిప్పులు చెరిగారు. "20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేసి సరఫరా చేసిన గతాన్ని దాచలేరు. వాస్తవాలు బయటపెడుతున్న సిట్‌పైనే విమర్శలు చేస్తారా? భక్తులు తిరగబడితే మీ గతి ఏమవుతుందో ఆలోచించుకోండి" అని హెచ్చరించారు.

ప్రజా నాయకుడి గళం.. ధర్మం వైపు బలం!
జ్యోతుల నెహ్రూ మాటల్లో ఉన్న బలం, ఆయన చూపిన ఆధారాలు చూసి అక్కడ ఉన్న వారంతా జై నెహ్రూ అంటూ నినాదాలు చేశారు. ప్రజల కోసం బతికే నాయకుడిగా, సామాన్యుడి గొంతుకగా నెహ్రూ ఈ ప్రెస్ మీట్‌ను ధర్మబద్ధంగా నడిపారు.

## మామను హత్య చేసిన అల్లుడికి యావజ్జీవ శిక్ష

**– పిఠాపురం కోర్టు సంచలన తీర్పు**

**తుని, మేజర్ న్యూస్ :** వడ్డీ వ్యాపార లావాదేవీల గొడవలో తన మామను (నల్లమిల్లి రాజారెడ్డి) హత్య చేసిన కర్రి మారెడ్డికి గౌరవ పిఠాపురం కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. తుని టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో జరిగిన ఈ ఘోర హత్యకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఘటన నేపథ్యం:
–బాధితుడు: నల్లమిల్లి రాజారెడ్డి (సీతారామాపురం గ్రామం).
–నిందితుడు: కర్రి మారెడ్డి (రాజారెడ్డి అల్లుడు).
–కారణం: రాజారెడ్డి వద్ద వడ్డీ వ్యాపార బాధ్యతలు చూస్తున్న మారెడ్డి, సుమారు రూ15,00,000 నగదును వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నాడు. ఈ విషయమై లెక్కలు అడగడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది.
హత్య జరిగిన తీరు:
26-11-2019 రాత్రి సమయంలో, పక్కా పథకంతో మారెడ్డి తన మామపై వెదురు కర్రతో తలపై తీవ్రంగా దాడి చేశాడు. ఈ దాడిలో రాజారెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు.

# స్వామివారి లడ్డులో జంతు కొవ్వు లేదని స్పష్టం చేసిన సీబీఐ కోర్టు

- హిందూ భక్తుల విశ్వాసాలతో రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
- రావులపాలెంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చిర్ల



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డు ప్రసాదంలో జంతు కళేబరాలు, జంతు కొవ్వు కలిసిందని కావాలనే తప్పుడు ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ, స్వామివారి లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతు కొవ్వు లేదా జంతు సంబంధిత పదార్థాలు లేవని సీబీఐ స్పష్టంగా తేల్చి చెప్పింది. కోట్లాది మంది హిందూ భక్తుల ఆరాధ్య దేవాలయమైన తిరుమల తిరుపతి దేవస్థానంపై కావాలనే అపవాదులుమోపి,భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనే దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం వ్యవహరించిందని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని జగ్గిరెడ్డి పేర్కొన్నారు. గురువారం రావులపాలెం పార్కు సమీపంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం బయట 50 కొబ్బరికాయలు కొట్టారు.

స్వామివారి ఆశీస్సులతో సత్యం గెలిచిందని, అసత్య ప్రచారాలు చేసిన వారికి ఇది తగిన గుణపాఠమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ,"హిందూ ధర్మాన్ని, తిరుమల లడ్డు పవిత్రతను రాజకీయ ప్రయోజనాల కోసం అపవిత్రం చేయాలని ప్రయత్నించిన కూటమి ప్రభుత్వానికి సిబిఐ బలమైన గుణపాఠం చెప్పిందన్నారు. ఆధారాలు లేకుండా చేసిన ఆరోపణలు, మీడియా ద్వారా సాగించిన దుష్ప్రచారం పూర్తిగా బయటపడింది. దేవాలయాల విశ్వాసాలను రాజకీయ అస్త్రాలుగా మార్చే వారికి ప్రజలు ఎప్పటికీ మన్నించరు" అని తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్, రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగర్జున యాదవ్, అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ, రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన పథకానికి విరాళాలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి గురువారం హైదరాబాద్, కొండాపూర్‌కు చెందిన ముదునూరి వెంకట సూర్య సుబ్బరాజు లక్ష్మి దంపతులు రూ.25,116లు; తణుకుకు చెందిన మాజెటి ఆదినారాయణ, వారి కుటుంబ సభ్యులు రూ.25,116లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## ఆత్రేయపురం గ్రామ జనసేన అధ్యక్షుడు అబ్బీస్ మృతి





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం గ్రామానికి చెందిన గ్రామ జనసేన అధ్యక్షులు యాతం శ్రీనివాస్ (అబ్బిస్) (42) అనే వ్యక్తి శస్త్ర చికిత్స వికటించి మృతి చెందారు. వెన్ను నొప్పితో బాధపడుతూ రాజమండ్రి ప్రైవేట్ హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారు. మత్తుమందు వికటించి శ్రీనివాసరావు మరణించారు. ఆయన పార్థివ దేహంపై నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముదునూరి రామరాజు, మాజీ ఎంపీపీ పిఎస్ రాజు చల్ల ప్రభాకర్ రావు, చేకూరి కృష్ణంరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల నియోజకవర్గ కూటమి నాయకులు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

# పల్లెల్లో 'స్వచ్ఛ' విప్లవం.. ఎనిమిది కొత్త ఈవీ ఆటోలు ప్రారంభం!

- చెత్త నుంచి సంపద సృష్టే లక్ష్యం: డీఆర్వో జె.వెంకటరావు
- ఆరు మండలాలకు కేటాయింపు.. జెండా ఊపి ప్రారంభించిన అధికారులు



**కాకినాడ, సూర్యప్రతినిధి :** గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను ఆధునీకరించే దిశగా జిల్లా యంత్రాంగం మరో కీలక అడుగు వేసింది. పల్లెల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి, వాటి ద్వారా ఆదాయాన్ని సృష్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమకూర్చిన నూతన వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. గురువారం కాకినాడ కలెక్టరేట్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన 8నూతన ఎలక్ట్రిక్ ఆటోలను జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకట రావు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.

**మారుమూల ప్రాంతాల్లోనూ చెత్త సేకరణే లక్ష్యం**

ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ, పర్యావరణ హితమైన ఈవీఆటోలద్వారా గ్రామీణప్రాంతాల్లోపారిశుద్ధ్యం మెరుగుపడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని ఎంపిక చేసిన ఆరు మండలాలకు ఈ8ఆటోలను కేటాయించినట్లు ఆయన తెలిపారు.

- ముఖ్య ఉద్దేశ్యం: ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించడం.
- గమ్యం: సేకరించిన చెత్తను నేరుగా 'సంపద సృష్టి కేంద్రాలకు' తరలించడం.
- అనుకూలత: ఈ ఎలక్ట్రిక్ ఆటోలు పరిమాణంలో చిన్నవిగా ఉండటం వల్ల గ్రామాల్లోని సందులు, మారుమూల వీధుల్లోకి కూడా సులభంగా వెళ్లే అవకాశం ఉంటుంది.

**నిరంతర పర్యవేక్షణ.. ప్రజల సహకారం అవసరం**

ఈ వాహనాల పనితీరును, చెత్త సేకరణ ప్రక్రియను స్థానిక పంచాయతీ కార్యదర్శులు నిత్యం పర్యవేక్షిస్తారని డీఆర్వో స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇళ్ల వద్దే చెత్తను వేరు చేసి ఇచ్చి పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని ఆయన కోరారు.తద్వారాపల్లెలుఆరోగ్యంగా, పరిశుభ్రంగా మారుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు, ఇన్చార్జి జిల్లా పంచాయతీ అధికారి ఎం. బాలామణి, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం సిబ్బంది మరియుఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉమా కమండలేశ్వర స్వామివారి హుండీ లెక్కింపు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలి శ్రీ ఉమా కమండలేశ్వర స్వామివారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 3 నెలల 21 రోజులకు రూ.2,56,969లు సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి తెలిపారు. చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, పర్యవేక్షణ అధికారులుగా ఈవో బి.కిరణ్, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, జూనియర్ అసిస్టెంట్లు, మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామివారి సేవకులు, సేవా సమితి సభ్యులు గ్రామస్థులు భక్తులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

**దస్తావేజులు పడిపోయినవి**

ఎల్లజనులకు తెలియజేయునది ఏమనగా జోళ్ళ రమేష్ అను నేను ముక్కొల్లు నుండి కిర్లంపూడి ది.20-01-2026న వెళ్ళుచుండగా, మార్గమధ్యలో నా ఖాళీ నివేశన స్థలం దస్తావేజులు ఎక్కడో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు అందజేయవలసినదిగా కోరుచున్నాను.

జోళ్ళ రమేష్,
ముక్కొల్లు, కిర్లంపూడి మండలం
ఫోన్ నెం : 6301228038

సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే సంప్రదించండి. సెల్ : 9032209779

# తిరుమల ప్రసాదంపై సుప్రీం వ్యాఖ్యలు చంద్రబాబుకు చెంపపెట్టు

- పవిత్ర తిరుమల లడ్డు ప్రసాదాన్ని రాజకీయం చేసిన ఘనుడు చంద్రబాబు
- బాబు వ్యాఖ్యల్లో నిజం లేదని తేల్చిన సిబిఐ సిట్..
- ఇప్పటికైనా తప్పు గ్రహించి ప్రజలను క్షమాపణ కోరాలి..



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పవిత్ర తిరుమల లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందంటూ ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు పన్నిన మహా కుట్రను సిబిఐ సిట్ బట్టబయలు చేసిందన్నారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి.. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె మాట్లాడుతూ జంతు కొవ్వుతో తిరుమల లడ్డును అపవిత్రం చేసారంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు నిరాధారం అని దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థ తేల్చిందన్నారు.. దీంతో చంద్రబాబు కుటిల రాజకీయ ఎత్తుగడ మరోసారి ప్రజలకు అర్థం అయ్యిందన్నారు.. అత్యంత పవిత్రమైన తిరుమల లడ్డు మహా ప్రసాదాన్ని అపహాస్యం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసారని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, టిటిడి మాజీ చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి,భూమన కరుణాకర్ రెడ్డిలపై చేసిన అసత్యప్రచారాలు, కుట్రలు నేటితో తొలగిపోయాయన్నారు.

చంద్రబాబు తిరుమల లడ్డు ప్రసాదం పై చేసిన తప్పుడు వ్యాఖ్యలను ఖండిస్తూ ఆనాడే వైవి సుబ్బారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారని గుర్తు చేసారు.. దీంతో చంద్రబాబు ఆనాడు సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిందన్నారు.. సిబిఐ సిట్ దాఖలు చేసిన ఫైనల్ ఛార్జ్ షీట్ లో తిరుమల లడ్డు ప్రసాదంపై చంద్రబాబు అనుయాయులు చేసిన ప్రచారం అసత్యమని తేలిందన్నారు.. తన రాజకీయ లబ్ది కోసం దేవుళ్లను వదలని చంద్రబాబులో ఇకనైనా మార్పురావాలని చేసిన తప్పుకు ప్రాయిశ్చితంగా ప్రజలను క్షమాపణ అడగాలని డిమాండ్ చేసారు.

ఎనిమిది పదుల వయసులో అయిన దేవుడు సద్బుద్ధి రావాలని కోరుకుంటునన్నారు. అసలు తిరుమల లడ్డు ప్రసాదం లో కలిపే నెయ్యి కల్తీ వ్యవహారానికి తెర తీసింది చంద్రబాబు ప్రభుత్వమేనని, 2019 ఫిబ్రవరి 18వ తేదీన 94 వేల కేజీలను రూ. 291 లకే కొనుగోలు చేసిన విషయం గుర్తు చేశారు.. అప్పట్లో హర్ష డైరీ గా ఉన్న ఆ సంస్థ ప్రస్తుతం భోలే బాబా డైరీ అన్నారు.. సదరు డైరీ సరఫరా చేస్తున్న నెయ్యి నాణ్యత సరిగ్గా లేదని 2022లోనే జగన్ ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసిందని తెలిపారు జమ్మలమడక నాగమణి.

# గొల్లగూడెం శివాలయాన్ని సందర్శించిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి

ఎటపాక, మేజర్ న్యూస్ : 2027వ సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా పోలవరం జిల్లా ఎటపాక మండలంలో పుష్కర ఘాట్ల పరిశీలనకై వచ్చిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ ని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు త్రిపుర పెంటవీడు పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో గోదావరి ఒడ్డున ఉన్న ఎంతో ప్రాచీనమైన కాకతీయ రాజులు ప్రతిష్టించిన శివాలయాన్ని సందర్శించమని కోరగా వెంటనే స్పందించిన పిఓ అధికారులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ప్రాజెక్ట్ అధికారికి స్థానిక నాయకులు బాచినేని మల్లేశ్వరరావు, దుద్దుకురి సతీష్, బలుసు సునీల్, రావి విజయ్, స్థానిక మత్స్యకారులు ఆలయ ప్రాముఖ్యత గురించి, గొల్లగూడెం ప్రధాన రహదారి నిర్మాణం నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేయమని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పిఓ భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న ఈ ఆలయంను అభివృద్ధి చేస్తాం అని, నూతన ఘాట్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. బ్రహ్మ సూత్రం కలిగిన శివలింగానికి పిఓ ప్రత్యేక పూజలు



చేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల ఎమ్మార్వో, ఎంపీడీవో, స్థానిక నాయకులు నలజాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

# జాతీయ ఓటరు అవగాహన ర్యాలీ




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మై భారత్ మరియు మహిళా డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన జాతీయ ఓటరు అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సూర్య నారాయణ రాజు, బిజెపి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మరియు టి. గోపి జిల్లా యువజన అధికారి ఆధ్వర్యంలో జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సూర్య నారాయణ రాజు, బిజెపి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉంటారని, ఓటు హక్కు ఉపయోగించెందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, ఓటును సక్రమంగా ఉపయోగిస్తే భారతదేశ భవిష్యత్తుని కాపాడిన వారము అవుతామని, నోటు కంటే ఓటు చాలా బలమైనదని తెలిపారు. ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ మనం ఓటును ఉపయోగించి మంచి వ్యక్తిని చట్టసభలలోకి పంపుతు మంచి పాలన ఉంటుందని తద్వారా మంచి సమాజం తయారవుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటుహక్కును కలిగివుండాలనీ దాని ద్వారానే పౌరుడు దేశంలో గుర్తింపును పొందుతాడని అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు దేశ భవిష్యత్తుకు పునాది రాళ్ళు అని అన్నారు. జిల్లా యువజన అధికారి టి.గోపి మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా ఓటు హక్కును గూర్చి అవగాహన కలిగివుండాలని, విద్యావంతుల ద్వారానే ఆరోగ్యకర సమాజం రూపొందుతుందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. అధికారిణి పి.సురేఖ దేవి, మరియు అధిక సంఖ్యలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం తీరుపై విచారణ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ర్యాలి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల విషయంలో వచ్చిన ఇబ్బందులు పై గురువారం విచారణ చేపట్టారు కొత్తపేట ఉప విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు, రావులపాలెం మండల విద్యాశాఖ అధికారి బి. శ్రీనివాసరాజు, ఆత్రేయపురం మండలం విద్యాశాఖ అధికారి ఎ.సత్యనారాయణ పాఠశాలకు వచ్చి విద్యార్థులు, గ్రామస్తులు మరియు ఎండిఎం సిబ్బందితో విడివిడిగా విచారణ చేశారు. ఎండిఎం విషయంలో విద్యార్థులకు ఎదురైన ఇబ్బందులను సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కొరకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రభుత్వం మెనూ ప్రకారం ఆహార పదార్థాలను తగిన పరిమాణంలో అందించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన ఆహారాన్ని తయారుచేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజలు సమస్యలు పరిష్కారానికి చర్యలు

**- రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి పేర్కొన్నారు. పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి తమ నివాసంలో గురువారం ప్రజలు నుండి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా పోలవరం మండలం కోండ్రుకోట గ్రామానికి సంబంధించిన ఉద్యోగ పనుల సమస్యలపై మండల స్థాయి అధికారులు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఏలూరు జిల్లాలో గిరిజన ఉద్యోగులకు పని ప్రదేశాలలో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని, తమపై అధికారులు అనవసరంగా ఒత్తిడి చేస్తూ చెప్పిన పనులు మాత్రమే చేయాలని బలవంతం చేస్తున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన బాధితులు తమకు సంబంధించిన భూసమస్యలపై జరుగుతున్న అవకతవకలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డికు వివరించారు.

పోలవరం జిల్లా గంగవరం మండలం మోహనపురం గ్రామంలో కుటుంబ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి తప్పుడు ఆధారాలతో అక్రమంగా పనులు జరుగుతున్నాయని బాధితులు ఆధారాలతో సహా చైర్మన్ కు ఫిర్యాదు చేశారు. దేవీపట్నం మండలం చిన్న భీంపల్లి గ్రామంలో వరి కుప్పలు మంటలకు కాలిపోయిన ఘటనపై సంబంధిత అధికారులు స్పందించకపోవడాన్ని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించిన అనంతరం చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి స్పందిస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసి ప్రతి సమస్య పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# రోటరీ గోల్డ్ క్లబ్‌కి అరుదైన గౌరవం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సత్ఫలితాలు ఇవ్వడమే కాక రోటరీ బ్లడ్ బ్యాంక్ ద్వారా ప్రాణదానం చేస్తున్నారని సికింద్రాబాద్ రోటరీ సైనిక్‌పురి క్లబ్ పూర్వ అధ్యక్షులు ఎం.శ్రీహరి కొనియాడారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీహరి పాల్గొని రోటరీ డిస్ట్రిక్ట్ తాలూకు 3150 ఫ్లాగ్ ను పిడిజి డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు కు అందజేశారు. శ్రీహరి మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో సమాజ అవసరాల కనుగుణంగా సేవా కార్యక్ర మాలు నిర్వహించడ మే కాక ఆపదలో ఉన్న రోగులను రక్షించడానికి బ్లడ్ బ్యాంకు ద్వారా నిరంతరం అందిస్తున్న సేవ ఎందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని కొనియాడారు. తమ (సికింద్రాబాద్) క్లబ్బు కూడా బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా ఆ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వివరిం చారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్‌ను సందర్శించడం ఆనందంగా ఉందని శ్రీహరి చెప్పారు. ఈ క్లబ్‌లో ప్రముఖ వైద్యులు సభ్యులుగా ఉండడం వరంగా ప్రస్తావిస్తూ ఆరోగ్య సమాజానికి వీరి సేవలు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమాలు చేయడం అభినందనీయ మని శ్రీహరి కొనియాడారు. హ్యాపీ స్కూల్స్ రోటరీ ప్రాజెక్ట్ పేరిట పాఠశాలల్లో చేస్తున్న కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నాయని శ్రీహరి అభినందించారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకో రావడం ద్వారా సత్వర సేవలు అందించడానికి వీలు కలుగు తోందని బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ ముత్తా నవీన్ కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి లను ఈ సందర్భంగా ప్రశంసించారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు డ్రీమ్ ప్రాజెక్టుగా మూడు దశాబ్దాల క్రితం డాక్టర్ ఎస్.వి.ఎస్. రావు ఆలోచన చేయడం వాటిని కార్యచరణ రూపంలోకి తీసుకురా వడానికి క్లబ్బు సభ్యులందరూ సహాయ సహకారాలు అందించడం నేడు వేలాదిమందికి పునర్జన్మల అందించిన ఘనత దక్కుతుందని శ్రీహరి ప్రశంసిం చారు.క్లబ్ అధ్యక్షులు డాక్టర్ టీవీ గోపీనాథ్ మాట్లాడుతూ క్లబ్బుకు రోటరీ ఫ్లాగ్‌ను అందజేసిన శ్రీహరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ తమ రోటరీ డిస్ట్రిక్ట్‌కు చెందిన రోటరీ ఫ్లాగ్‌ను శ్రీహరికి అందజేశారు.డాక్టర్ గోపి మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాల నిర్వహణకు సేవా భావం కలిగిన సభ్యులు మరియు దాతల సహకారమే అందుకు ప్రధాన కారణమని అన్నారు. విద్యా వైద్య క్రీడా మరియు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం శ్రీహరిని శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ్ చక్ర వర్తి, చిక్కం రామచంద్రరావుతో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 'ఊర్జావీర్' పథకానికి స్పందన భేష్

**– ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించే ఉద్దేశంతో ప్రజలకు ఇంధనాన్ని ఆదా చేసే పరికరాలపై అవగాహన కల్పించడంతో పాటు ఔత్సాహికులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ఆధ్వర్యంలో అమలు చేస్తున్న 'ఊర్జావీర్' పథకానికి ఆంధ్రప్రదేశ్ ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీపాద్ నాయక్ తెలిపారు. 'ఊర్జావీర్' పథకం అమలు, పథకం ద్వారా ఏపీకి అందిస్తున్న కేటాయింపులపై గురువారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2024, డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రారంభించిన ఈ పథకం ద్వారా ఏపీలో ఇప్పటివరకు 8,685 మంది నమోదు చేసుకోగా, ఇది దేశంలోనే అత్యధికమన్నారు. అలాగే నేషనల్ ఎఫిషియన్ట్ కుకింగ్ ప్రోగ్రాం (ఎన్ఈసీపీ) ద్వారా ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలకు 11,419 ఇండక్షన్ కుక్ టాప్ లు కొనుగోలు చేయగా, కాకినాడ జిల్లాకు 445 యూనిట్లు కేటాయించినట్లు కేంద్రమంత్రి శ్రీపాద్ నాయక్ వెల్లడించారు.

# ఏజెన్సీలో పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు





రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీలో పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో రంపచోడవరం డివిజన్ పరిధిలో గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో పాడి పరిశ్రమ అభివృద్ధి చేయుటకు పశు సంవర్ధక శాఖ వైద్యాధికారులు, వెలుగు ఏపియం లు, ఉపాధి హామీ పథకం ఏపీఓలతో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి ఎన్ వి రమణ మాట్లాడుతూ అడ్డతీగల, గంగవరం, రాజవొమ్మంగి మండలాల్లో ఒక్కొక్క గ్రామంలో పదిమంది చొప్పున మహిళా సంఘాల సభ్యులను ఎంపిక చేసి 49వేల రూపాయలు సబ్సిడీతో గేదెలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పశుసంవర్ధక వైద్యాధికారులు, వెలుగు ఏపీఎంలు గేదెలు సంతలను పరిశీలించి మంచి పాలిచ్చే గేదెలు కొనుగోలు చేయుటకు నివేదికలు సమర్పించాలన్నారు. అడ్డతీగల, గంగవరం రాజమ్మంగి మండలాల్లో మొత్తం 180 మంది గిరిజన మహిళలకు గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుండి పాడి పరిశ్రమ అభివృద్ధి చేయుటకు 10 కోట్ల యాభై లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఒక్కొక్క లబ్దిదారునికి గోకులం షెడ్‌తో పాటు సుమారు 50 సెంట్లు భూమిలో పశువులకు మేత పెంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా పశువులు కొనుగోలు చేసిన లబ్దిదారులకు మూడు నెలలపాటు మేతకు ఐటీడీఏ ద్వారా డబ్బులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ఉపాధి పథకం అనుసంధానంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ వారి ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్ మాట్లాడుతూ గిరిజన మహిళా సంఘాల సభ్యులకు పాడి పరిశ్రమ అభివృద్ధి చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పాడి పరిశ్రమపై మహిళ సంఘాల సభ్యులు, గిరిజనులకు పశువుల పాడిపై అవగాహన ఉండాలన్నారు. గోకులం షెడ్లలో కరెంటు, పెంచింగ్, బోర్లు, మోటార్లు తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో ఐటీడీఏ పరిపాలన అధికారి యర్రంశెట్టి రాజు, పశుసంవర్ధక వైద్యాధికారులు గోపిక, తరుణ్ కుమార్, వెలుగు డిపిఎం దుర్గాప్రసాద్, ఏపీవోలు ప్రకాష్, చిరంజీవి, శ్రీనివాస్, వెలుగు ఏపీయంలు అప్పారావు, అప్పలకొండ, అంజు, ట్రైకర్ అధికారి నాగభూషణం, రైతులు పాల్గొన్నారు.

# లారీ–ఆటో ఢీ

**– కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని దుర్మరణం**
**– ఘటనా స్థలానికి ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్.. బాధిత కుటుంబానికి పరామర్శ**





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**కాకినాడ రూరల్ మండలం రాయుడుపాలెం జంక్షన్ వద్ద గురువారం ఉదయం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురు విద్యార్థులు గాయపడ్డారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థులతో వెళ్తున్న ఆటోను లారీ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది.

ఘటన వివరాలు: రాయుడుపాలెం కరెంట్ సబ్‌స్టేషన్ సమీపంలో విద్యార్థులను తీసుకువెళ్తున్న ఆటోను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాలుగో తరగతి చదువుతున్న కె. లక్ష్య ఐశ్వర్య (09) తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను అచ్చంపేట ఏడీబీ రోడ్డులోని మెడికోవర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. మిగిలిన నలుగురు విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: ఇన్చార్జి కలెక్టర్

ప్రమాద విషయం తెలియగానే జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ వేగంగా స్పందించారు. బాధిత కుటుంబ పరామర్శ మెడికోవర్ ఆసుపత్రికి చేరుకున్న కలెక్టర్, మృతి చెందిన ఐశ్వర్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

– జీజీహెచ్ సందర్శన: అనంతరం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న నలుగురు విద్యార్థులను ఆయన సందర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

– ఆదేశాలు: గాయపడిన విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని జీజీహెచ్ అధికారులను ఆదేశించారు. "చిన్నారి లక్ష్య ఐశ్వర్య మృతి చెందడం అత్యంత విచారకరం. పాఠశాల విద్యార్థుల ప్రయాణాల విషయంలో రవాణా నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటాం." అని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ భరత్ అన్నారు.

పర్యవేక్షణలో అధికారులు..కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లి బాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య, అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్ మరియు కేంద్రీయ విద్యాలయ ప్రతినిధులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గోల్డ్ లోన్ మేళా



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆవరణలో గురువారం గోల్డ్ లోన్ మేళా ఘనంగా నిర్వహి ంచారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ టి.మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ఏపిఓ జనరల్ డి.ఎన్.వి.రమణ జ్యోతి ప్రజ్వలన చేసి గోల్డ్ లోన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఆఫర్స్ చేసే పలు పథకాలు, సేవలను ప్రజలకు, వ్యాపారులకు తెలియచేయాలని సూచించారు. అలాగే వ్యక్తిగత రుణాలు, హోమ్ లోన్, కార్ లోన్, టూ వీలర్ లోన్, ఫోర్ వీలర్ లోన్, ట్రాక్టర్ లోన్, కిసాన్ గోల్డ్ కార్డ్, బిజినెస్ లోన్, ఎల్ఏపి లోన్, ఓడి లోన్, క్రెడిట్ కార్డ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, నివా భూప హెల్త్, హెచ్‌డిఎఫ్‌సి హెల్త్, హెచ్‌డిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్స్ వంటి పథకాలను చురుకుగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు బ్యాంకు శాఖ ద్వారా వినియోగదారులకు పలు సేవలు అందిస్తున్నామని బ్యాంకు మేనేజర్ మురళీమోహన్ తెలియజేసారు.

# అంగన్వాడి హెల్పర్‌ను విధుల్లోకి తీసుకోవాలి





**- జిల్లా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ హెల్పర్‌గా పనిచేస్తున్న ఎ.గౌరీ వెంకటలక్ష్మిని విధుల్లో కి తీసుకోవాలని డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు బండి వెంకటలక్ష్మి డిమాండ్ చేసారు. గురువారం మండలంలోని లక్ష్మీపోలవరం గ్రామ సచివాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు,అధ్యక్షులు బండి వెంకటలక్ష్మి, జిల్లా ల్లా ప్రధానకార్యదర్శి కె.కృష్ణవేణి, ప్రాజెక్టు ప్రధానకార్యదర్శి యు.సుశీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ కొత్తపేట ప్రాజెక్ట్ రావులపాలెం మండలం ఎల్.పోలవరం కోడ్ నెంబర్ 31 లో అంగన్వాడి హెల్పర్‌గా పనిచేస్తున్న గౌరీ వెంకటలక్ష్మిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, రాజకీయ వేధింపులు ఆపాలని నినాదాలు చేసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. 2022లో అంగన్వాడి పోస్ట రిక్రూట్మెంట్లో భాగంగా లక్ష్మీపోలవరంలో ఆమెను అపాయింట్మెంట్ చేస్తూ అధికారులు ఆర్డర్ ఇచ్చారని, ఆ సమయంలో స్థానికతను ఆధారంగా ఆమెను నియమించారని కానీ ఈరోజు రేషన్ కార్డు లేదనే పేరుతో జిల్లా అధికారులు ఆమెను తొలగించడం అన్యాయమని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డు ఆన్లైన్లో ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని ఈ ప్రభుత్వమే చెప్తుంది కదా అటువంటి పరిస్థితుల్లో రేషన్ కార్డుని సాకుగా చూపించి ఉద్యోగం తీయడం చాలా అన్యాయం అని చెప్పి దుయ్యబట్టారు. స్థానిక శాసనసభ్యులు ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకుని ఆమెకు ఉద్యోగం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అధికారులు తక్షణము మరొకసారి విచారణ చేసి ఆమెను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రధాన రహదారిపై భారీ ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. సచివాలయం వద్ద బైటాయించి గౌరీ వెంకటలక్ష్మిని విధుల్లోకి తీసుకొనే వరకూ ఉద్యమం ఆగదని దీనిని మరింత ఉధృతం చేసి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో న్యాయపోరాటం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి సూర్యకళ, మండల నాయకులు, అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి నెల ఫించన్లు ఒక రోజు ముందుగానే పంపిణీ

**- కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఎన్‌టిఆర్ భరోసా పథకం క్రింద ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఫించన్ల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దాపురం పురపాలక సంఘంలో ఒక రోజు ముందే పంపిణీ చేయడం జరుగుతుందని, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఫిబ్రవరి 1వ తేది ఆదివారం సెలవు రోజు కావడంతో జనవరి 31న పంపిణీ చేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. పెద్దాపురం పురపాలక సంఘంలో 5,981 ఫించన్లకు సంబంధించి రూ.2కోట్ల 89లక్షల 79,500లు పంపిణీ చేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు.

## ఒక రోజు ముందుగానే ఫించన్ల పంపిణీ

**- ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** ఎన్‌టిఆర్ భరోసా పథకం క్రింద ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఫించన్ల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో ఒక రోజు ముందే పంపిణీ చేయడం జరుగుతుందని, ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఫిబ్రవరి 1వ తేది ఆదివారం సెలవు రోజు కావడంతో జనవరి 31న పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. పెద్దాపురం మండలంలో 11,462 ఫించన్లకు సంబంధించి రూ.4కోట్ల 91 లక్ష 61,500 లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు.

# అన్నవరం క్షేత్రంలో భీష్మ ఏకాదశి వేడుకలు







**- భక్తులతో కిక్కిరిసిన రత్నగిరి**

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని వేలాది మంది భక్తులు రత్నగిరికి తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ముందు రోజు రాత్రి 10:00 గంటలు నుండి స్వామివారి వ్రతం టికెట్లు ప్రారంభించారు. ఒంటిగంట నుండి ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు, దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్ స్వయంగా క్షేత్రంలోని క్యూలైన్లను పర్యవేక్షించారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించి, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. అన్నవరం దేవస్థానంలో కోలాటం, భరతనాట్యం, బుర్రకథ, పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా స్వామివారికి జరిగిన ప్రత్యేక అభిషేకాల్లో మరియు అర్చనల్లో దేవస్థానం ఈవో వేంద్ర తినాధరావు, చైర్మన్ ఐ.వి.రోహిత్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల సౌకర్యాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు మంచినీరు, పాలు, బిస్కెట్లు నిరంతరం సరఫరా అయ్యేలా చైర్మన్ రోహిత్, ఈఓ త్రినాధరావు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్ మరియు ఈఓ శ్రీ వేంద్ర త్రినాధరావు మాట్లాడుతూ "భీష్మ ఏకాదశి వంటి విశిష్ట రోజున సత్యదేవుని దర్శించుకోవడం భక్తుల పూర్వజన్మ సుకృతమని, విచ్చేసిన ప్రతి భక్తుడికి త్వరితగతిన దర్శనం కలిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని" తెలిపారు. స్వామివారి దివ్య అనుగ్రహంతో భక్తులందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యములు, సుఖశాంతులు కలిగి ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని తెలియచేశారు.

## శ్రీ రాజారాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామికి బదిరెడ్డి ప్రత్యేక పుష్పాలతో అలంకరణ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ రాజారాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయానికి బదిరెడ్డి గోవిందు అధ్వర్యంలో ప్రతేక పూలతో అలంకరించారు. ఈ సందర్భగా తెల్లవారుజాము నుండి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తొలి పూజను ఆనవాయితీ ప్రకారం బదిరెడ్డి గోవిందు దంపతులు, కుటుంబ సభ్యులు చేతుల మీదుగా జరిపించారు.

ఆలయాలలో భజనలు, భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నాయి. ఈ సందర్భముగా బదిరెడ్డి గోవిందు మాట్లాడుతూ, వంశపారపర్యంగా, మా తాతల కాలం నుండి ప్రతీ ఏటా భీష్మ ఏకాదశి పర్వదినాన మా కుటుంబ సభ్యులచే స్వామివారికి ఆలయానికి ప్రత్యేక పుష్పాలతో అలంకరణ కొనసాగిస్తున్నామని అన్నారు. తెల్లవారు తొలి పూజలో మా కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ భీష్మ ఏకాదశి పర్వదినము సందర్భముగా ప్రతీ ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని రాజారాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామిని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా గోవిందు తెలిపారు.

## రోడ్డు పనులను పరిశీలించిన మండల అధ్యక్షులు గొల్లపల్లి



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి నుండి చిన్నింపేట వరకూ(1.35) కోటి 35 లక్షల రూపాయలు వ్యయంతో నూతనంగా నిర్మింస్తున్న రోడ్ పనులను ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి గురువారం పరిశీలించారు. రోడ్ పనులను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. త్వరితగతిన రోడ్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపురం సర్పంచ్ పీతల నూకరాజు, వైస్ ఎంపీపీ సాదే లోవరాజు, దనేకుల భద్రం, సుంకర సత్తిబాబు గారు మాజీ ఎంపీటీసీ ఓనుం మంగ, బచ్చుల శివ, అదృష్ట దీపుడు, జార్జ్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్కొనారు.

## భవిత దివ్యాంగుల పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం భవిత దివ్యాంగుల పాఠశాలకు మద్దుల రాజేశ్వరి ఆర్థిక సహకారంతో వాటర్ ఫిల్టర్ ను హెల్పింగ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ యూత్ సభ్యులు మద్దుల స్వరూప్ మాట్లాడుతూ భవిత పాఠశాలకు హెల్పింగ్ యూత్ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్‌ను అందజేయడం చాలా సంతోషంగా ఉందని, పాఠశాల విద్యార్థులకు అవసరమైన వస్తువులను హెల్పింగ్ యూత్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాలు వాణి పద్మజ మాట్లాడుతూ హెల్పింగ్ సభ్యులు పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన వస్తువులను గతంలో అందజేయడం జరిగిందని, ఇప్పుడు వాటర్ ఫిల్టర్ అందజేశారని, వాటర్ ఫిల్టర్ వల్ల విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు పి.బుజ్జి, హెల్పింగ్ యూత్ సభ్యులు ఎస్కె అలీషా, రామ్ లాల్, బశీడికోటి,పర్వత శివ,బన్నీ,బాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కత్తిపూడి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- అగ్నికి ఆహుతైన రెండు లారీలు
- వెస్ట్ బెంగాల్‌కు చెందిన క్లీనర్ మృతి



**శంఖవరం, మేజర్ న్యూస్ :** శంఖవరం మండలం కత్తిపూడి శివారు రావికంపాడు వెళ్లే జంక్షన్ వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. జాతీయ రహదారిపై కంటైనర్ వాహనం, మరో లారీని ఢీకొనడంతో రెండు వాహనాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో వెస్ట్ బెంగాల్‌కు చెందిన కంటైనర్ క్లీనర్ సజీవ దహనమై అక్కడికక్కడే మృతి చెందాడు.

వివరాల్లోకి వెళితే... చేపల మేతతో వెళ్తున్న లారీని వెనుక నుంచి అతివేగంగా వచ్చిన కంటైనర్ వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. ఢీకొన్న వెంటనే వాహనాల ఇంజిన్ల నుంచి భారీగా మంటలు చెలరేగి క్షణాల్లోనే రెండు లారీలను పూర్తిగా చుట్టుముట్టాయి. మంటలు తీవ్రమవడంతో రహదారిపై భయానక పరిస్థితి నెలకొంది. ప్రమాద సమయంలో అప్రమత్తమైన రెండు వాహనాల డ్రైవర్లు వెంటనే బయటకు దూకి ప్రాణాలతో బయటపడగా, కంటైనర్ వాహనంలో ఉన్న క్లీనర్ మంటల్లో చిక్కుకుని బయటకు రాలేక సజీవ దహనమయ్యాడు. మృతి చెందిన వ్యక్తి వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే హైవే రెస్క్యూ వాహనాలు, అగ్నిమాపక సిబ్బంది, అంబులెన్స్‌లు సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ పరిస్థితిని నియంత్రించేందుకు అన్నవరం పోలీసులు సంఘటన స్థలంలో మోహరించి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. ప్రమాద సమాచారం అందుకున్న ప్రతిపాడు సీఐ సూర్య అప్పారావు, అన్నవరం ఎస్సై శ్రీ హరిబాబు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ధరించాలి

- ఎంవిఐ ప్రసాద్, ఎస్సై వి.మౌనికలు




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం రవాణా శాఖ మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో హెల్మెట్ ర్యాలీ మరియు ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఎస్సై వి.మౌనికలు మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులందరూ విధిగా హెల్మెట్ ధరించాలని తెలుపుతూ అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆటోలు కూడా పరిమితికి మించి ఎక్కువమంది ప్యాసింజర్లను ఎక్కించుకోరాదని, వాహనాలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు తప్పనిసరిగా ఫోర్స్‌లో ఉండాలని, ట్రిబుల్ రైడింగ్ మరియు మద్యం సేవించి వాహనం నడపరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ చేయరాదని, అధిక వేగం అత్యంత ప్రమాదకరమని, వాహనాన్ని నడిపేటపుడు వాహన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, సురక్షితమైన డ్రైవింగ్ చేసి గమ్యాన్ని చేసుకోవాలని, వాహనాలను మైనర్లకు ఇవ్వరాదని, వారు సూచిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పలువురు వాహనదారులు, పోలీస్ సిబ్బంది, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి ఘటనలో సిట్ చార్జ్ షీట్‌పై వైకాపా తప్పుడు ప్రచారం చేస్తుంది

**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** తిరుమల కల్తీ నెయ్యి ఘటనలో సిట్ చార్జిషీట్ పై వైకాపా తప్పుడు ప్రచారం చేస్తుందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్ఎన్ వర్మ ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయం నందు గురువారం పత్రికా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడలేదని సిట్ ఛార్జిషీట్లో పేర్కొందంటూ వైకాపా చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొట్టాలని, భాగవాన్ పూర్ లోని బోలే బాబా డైరీ మిల్క్ ప్రైవేటు లిమిటెడ్ ద్వారా 2019 - 2024 వరకూ ఆవు నెయ్యి ముసుగులో తిరుమలకు సరఫరా చేసారన్నారు. పాలతో పనిలేకుండా రసాయనాలు ఉపయోగించి, నెయ్యి ఎలా తయారు చేయెచ్చో వైకాపా నేతలకు బాగా తెలుసని, తిరుమల పవిత్రతకు భంగం కలిగించేలా, భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా వ్యవహరించిన వారికి శిక్ష పడాలని, అన్నీ వాళ్లే చేసి...తెలుగుదేశం పార్టీపై నెట్టేయాలని ప్రయత్నాలు చేశారన్నారు.

# తిరుమల పవిత్రతను వైసీపీ దెబ్బతీసింది

- లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించినట్టు సిట్ నివేదిక
- మాజీ సీఎం జగన్ శ్రీవారి భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు వైసీపీ నాయకులు దెబ్బతీశారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విమర్శించారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ రిపోర్టు బయటకు వచ్చిన నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దుశ్చర్యలకు నిరసనగా గురువారం ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో కొత్తపేట బస్టాండ్ సెంటర్ నుంచి శ్రీ హరిహర దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆలయాన్ని శుద్ధి చేసి,వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిట్ నిజానిజాలు నిగ్గు తేల్చి పాలు పదార్థాలే లేని కల్తీ పదార్థాలతో లడ్డూలను తయారు చేసినట్లు బయట పెట్టిందన్నారు.లడ్డూల నాణ్యతను దెబ్బతీసి తిరుమల పవిత్రతను దెబ్బతీసారని వ్యాఖ్యానించారు.తప్పు జరిగిందని సిట్ తేల్చినా పశ్చాత్తాపం లేకుండా వైసిపి నాయకులు ఎదురు దాడి చేస్తున్నారని మండిపడ్డారు.ఈ విషయంలో మాజీ చైర్మన్ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకున్న సంగతి గుర్తు చేశారు.ఇప్పుడు తప్పు జరిగిందని తేలడంతో దీనికి పూర్తి సమాధానం వైసిపి పార్టీ చెప్పాలన్నారు.జగన్మోహన్ రెడ్డి శ్రీవారి భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.60 లక్షల టన్నుల నెయ్యి కానీ కల్తీ పదార్థం వాడటం జరిగిందని, సుమారు 250కోట్ల అవినీతి సిట్ విచారణ ద్వారా బయటపడిందన్నారు.కల్తీ నెయ్యితో తయారుచేసిన 20 కోట్ల లడ్డూలను భక్తులకు అందించారని అన్నారు.వైసీపీ హయాంలో హిందూ దేవాలయాలపై నిరంతరం దాడులు జరిగాయన్నారు.తిరుమల తిరుపతి వ్యవహారంలో నాటి వైసిపి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరించిందన్నారు.ఇప్పటికైనా పశ్చాత్తాపం చెందాలని,జరిగిన తప్పును తప్పుగా ఒప్పుకుని ప్రాయశ్చిత్తం చేసుకోవాలన్నారు.ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని బండారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు,గనిశెట్టి వీరేష్,ముత్యాల బాబ్జి,కంఠం శెట్టి శ్రీనివాస్,వీళ్ల మారుతి,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాక పుష్కర ఘాట్ సందర్శించిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** 2027వ సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ఎటపాక మండలంలో పుష్కర ఘాట్ల పరిశీలనకై వచ్చిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ ని మాజీ జిల్లా తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ నల్లజాల శ్రీకాంత్, తెలుగు యువత కార్యదర్శి ఏలూరు ఠాగూర్, నెల్లిపాక పంచాయతీ పరిధిలోని గోదావరి ఒడ్డున ఉన్న పుష్కర ఘాట్ సందర్శించమని కోరగా, ఆయన వెంటనే స్పందించి, అధికారులతో కలిసి గురువారం పుష్కర ఘాట్ సందర్శించారు. ప్రాజెక్ట్ అధికారికి స్థానిక నాయకులు మాగంటి సాయి, వెంకటేశు, పుష్కర్ ఘాట్ ఎక్స్‌టెన్షన్ మరియు సిసి రోడ్లు ఏర్పాటు చేయమని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పిఓ భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న, ఈ పుష్కర్ ఘాట్ అభివృద్ధి చేస్తాం అని, ఘాట్ ఎక్స్‌టెన్షన్ సీసీ రోడ్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల ఎమ్మార్వో, ఎంపీడీవో, స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అధికారులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

- వైస్ ఛైర్మన్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** అధికారులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ సూచిం చారు. గురువారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్యంపై దృష్టిపెట్టాలని, తెలిపారు. అనంతరం కౌన్సిల్ అజెండాలోని పలు అంశాలు, అభివృద్ధిపై చర్చించడం జరిగింది. దీనితో పాటు పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డులలో సమస్యలపై సమావేశంలో లేవనెత్తారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీ, మున్సిపల్ డిఇ కె.రాజారావు, ఆర్వో అచ్యుతరాజు, మున్సిపల్ టిపిఓ చింతా ఫణికుమార్, ఏఇలు ఉమామహేశ్వరి, పి.వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్ఐ గంగాధర్, కౌన్సిలర్ గుమస్తా అత్తిలి వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపోడు భూములు సాగుకు సర్వే



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ తామరపల్లి గ్రామంలో కొండపోడు భూములు సాగు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు గతంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికు కొండపోడు భూములు సాగు చేసుకుంటామని, కానీ ఎటువంటి పత్రాలు లేవని వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది.

దీంతో గురువారం రెవిన్యూ అధికారులు, ఫారెస్ట్ సిబ్బంది సర్వే ప్రారంభించారు. సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి, ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైతే రైతులు తోటలు పెంచుకొని పట్టాలు లేకుండా ఉన్నారో వారు అందరూ సర్వే చేయంచుకోవాలని, సర్వే పూర్తి అయిన తరువాత ఉన్నతాధికారులకు నివేదిక పంపి, అప్పుడు గ్రామ సభ నిర్వహించి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్‌వో సత్యనారాయణ, సర్వేయర్లు లీలా కృష్ణ, ఫారెస్ట్ సిబ్బంది సుజాత, శుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# పీఠికాపుర కళావేదికపై... సుందోప సుంద కలహ

– అలరించిన కర్ణాటక సాంప్రదాయ జానపద నృత్య రూపకం



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య,పిఠాపురం వారి ఆధ్వర్యంలో... పీఠికాపుర కళావేదికపై కర్ణాటక సాంప్రదాయ జానపద నృత్య రూపకం యక్షగానంలో 'సుందోపసుంద కలహ' చక్కగా అభినయించి ప్రేక్షకులను మెప్పించారు. సుందోపసుంద కలహ షోనితాపురని పరిపాలించే నికుంభుడనే రాక్షస రాజుకి సుంద మరియు ఉపసుంద అనే ఇద్దరు కుమారులున్నారు. వారు చాల సన్నిహితంగా ఉండే అన్నదమ్ములు. వారిద్దరు కలిపి బ్రహ్మ దేవునికి తపస్సు చేసి ఒక వరాన్ని సంపాదించారు. వారిరువురి మధ్య గొడవ వచ్చి వాళ్ళకు వాళ్ళే చంపుకుంటే తప్ప ఎవరివల్ల చావు లేకుండా ఉండేటట్లు వరాన్ని పొందారు. ఈ వరంయొక్క బలంతో రాజులందరిని ఓడించి, దేవలోకంతో సహా రాజ్యాలను స్వాధీనపరచుకున్నారు. వారిని ఎవ్వరూ ఆపలేక పోయారు. చివరికి నారాయణుడు వారిని ఎదుర్కోగా వర ప్రభావం వలన ఓడించలేక పోయాడు. వారిని సంహరించడానికి నారాయణుడు అతిలోక సుందరియైన దేవతా కన్య తిలోత్తమను శృష్టించాడు. సుందోప సుందులిద్దరు తిలోత్తమను చూసి ఆకర్షితులై... నాకు మాత్రమే ఈ అందాల రాశి సొంతం కావాలని అనుకోవడంతో వారిద్దరి అసూయ ద్వేషాలు పెరిగాయి. అన్నదమ్ముల అనుబంధాన్ని మరచిపోయి ఒకరినొకరు ఒకరినొకరు చంపుకోవడం జరిగింది. వరాన్ని పొందిన ప్రకారం వారి వినాశనానికి వారే కారణమయ్యారు. నీతి : అత్యాశ, అసూయ, వ్యామోహం విడరాని బంధాన్ని కూడా నాశనం చేస్తుంది.

సుందుడుగా నిరంజన్, ఉపసుందడుగా ప్రవీణ్ హెగ్డే, విష్ణువుగా మంజునాద్ హెగ్డే, తిలోత్తమగా మల్లిక రాఘవేంద్ర చక్కగా నర్తించారు. భాగవతార్ పరమేశ్వర్ హెగ్డే, మద్దెల శ్రీ పాద భట్, చండె ఉమేశ్ హెగ్డే చక్కటి సహకారాన్ని అందించారు. గట్టి శ్రీకృష్ణదేవరాయలు, బాదం సూర్యప్రకాశరావు, కొండేపూడి శంకర్రావు, అల్లవరపు నగేశ్, వసంతా ప్రసాద్, రాయవరపు సుబ్బారావు, సీతాలక్ష్మి, మరియు అధిక సంఖ్యలో నాట్య ప్రియులు హాజరైనారు

## వైసీపీ బలోపేతమే లక్ష్యంగా కమిటీల నిర్మాణం

– నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సమావేశం

– కొత్తపేట నియోజకవర్గ వైసీపీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించిన చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించిన పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్, రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగర్జున యాదవ్, అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎంపీ చింతా అనురాధ, రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం మనకు చాలా ముఖ్యమైన ఘట్టమని, పార్టీకి కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు భవిష్యత్‌లో తోడుగా ఉంటామని తెలియచేశారు. అలాగే కమిటీ నిర్మాణం పూర్తి అయిన తర్వాత అందరికి ఇన్సూరెన్స్ మరియు ఐడీ కార్డ్స్ అందించే కార్యక్రమం చేస్తామని భరోసా అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెరవలి పోలీస్ స్టేషన్ సందర్శించిన డిఎస్పి దేవకుమార్



పెరవలి, మేజర్ న్యూస్ : వార్షిక తనిఖీల్లో భాగంగా జనవరి 29వ తేదీ గురువారం కొవ్వూరు సబ్ డివిజన్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి దేవకుమార్ పెరవలి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డ్స్ మరియు కేసులపై ఆరాతీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి దేవకుమార్ వెంట నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ తిలక్ పాల్గొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో యాక్సిడెంట్లు, దొంగతనాలు జరగకుండా చూడాలని పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వరావుకు సిబ్బందికి తగు సూచనలు అందించారు.

## ఘనంగా ప్రారంభమైన భక్తాంజనేయస్వామి ఏకాహమహోత్సవాలు



**పెరవలి,మేజర్ న్యూస్ :** నల్లాకులవారిపాలెం భక్తాంజనేయస్వామి ఏకాహమహోత్సవాలు జనవరి 29వ తేదీ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం వేకువజామునుండే నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి దర్శనం ప్రారంభించారు. స్వామివారి సన్నిధిలో మహిళా భక్తుల ఆధ్వర్యంలో కోలాటం భజనలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకటలాడాయి. చాలామంది భక్తులు స్వామి వారికి పటిక బెల్లం తులాభారం తో మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం మారుతి దీపావళి బాణసంచా వ్యాపారుల సౌజన్యంతో భారీ ఎత్తున కాల్చిన బాణసంచా పేలుళ్లతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది అనంతరం నాటికలు మ్యూజికల్ నైట్లు నిర్వహించారు. ఉత్సవాలు సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా చలువ పందిర్లు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలు చేశారు. జాతీయ రహదారి పక్కనే ఉండటంతో భారీ ఎత్తున వచ్చిన భక్త జన సందోహాన్ని పెరవలి ఎస్ఐ ఎం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో పెరవలి పోలీస్ వారు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ఏ ప్రమాదాలు జరగకుండా చూశారు.

## పిపిపి విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

– వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడిపించాలి

– పిడిఎస్‌యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కే.సతీష్




**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం 16 వైద్య కళాశాలను పిపిపి విధానాన్ని తీసుకువచ్చి లీజ్‌కి ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే ఈ పీపీపీ విధానాన్ని రద్దు చేసి, వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడిపించాలని పిడిఎస్ యూ విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కే. సతీష్ డిమాండ్ చేశారు. విద్య వ్యవస్థలో సమస్యల పరిష్కారానికై విద్యాశాఖ మంత్రి స్పందించే వరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రంలో నిరసన ర్యాలీలు ధర్నాలు చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి యస్ యు విజృంభణ) పిలునిచ్చారు. పిడియస్ యు విజృంభణ ఆధ్వర్యంలో... గురువారం స్థానిక పిఠాపురం ఆర్ఆర్ బిహెచ్ ఆర్ కళాశాలలో డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి డి యస్ యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కే.సతీష్ మాట్లాడు తూ... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు రూ. 680 0 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తా మని మాయమాటలు చెప్పి అధికారం చేపట్టారని, ఇప్పటికీ అది పూర్తికాలేదన్నారు. విద్యా సంవత్సరం ముగుస్తున్న కానీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలో, కళాశాలలో పూర్తిస్థాయిలో నీరు, విద్యుత్, సానిటేషన్, బాత్రూం సౌకర్యలేక అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికే పాఠశాల విద్య నుంచి మొదలు స్నాతక విద్య వరకు అంచలంచెలుగా దెబ్బ కొడుతున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లకు పక్క భవనాలు లేవని, ఒకవేళ ఉన్నా.అవి శిథిలావస్థలో ఉన్నా యని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని, ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలుపరుస్తూ... అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్కు పక్క భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ భూములను కబ్జా చేయకుండా కాపాడాలని, విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు సౌకర్యం కల్పించాలని, పై సమస్యలపై విద్యార్థిని విద్యార్థులు, మేధావులు, ప్రజలు, స్పందించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె




**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బి నిర్మల, పి రామరాజు, జి సురేష్ తదితరులు గురువారం పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాలు గురువారం అధికారులకు సమ్మె నోటీసును అందజేశారు.సీఐటీయూ పోలవరం జిల్లా సహాయ కార్యదర్శి పి రామరాజు, అంగన్వాడి యూనియన్ జిల్లా బి నిర్మల, సీఐటీయూ జిల్లా నాయకులు జి సురేష్ ఆధ్వర్యంలో పలు శాఖల అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. అనంతరం స్థానిక తాపీ మేస్త్రి సంఘం సమావేశ మందిరంలో సిఐటియు కో కన్వీనర్ జి సురేష్ అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల విస్తృత సమావేశంలో సిఐటియు నేతలు రామరాజు,నిర్మల తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కులకు భంగం కలిగించే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని,8 గంటల పని విధానాన్ని అమలుచేయాలని, రవాణా రంగంలో పెంచిన చలానులు,టోల్ గేట్, ఇన్సూరెన్స్,ఫిట్ నెస్ ఛార్జీలు తగ్గించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని,ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని,స్కిం వర్కర్లు,కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రైతాంగ పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని,నిత్యావసర సరుకుల ధరలు,కరెంటు ఛార్జీలు తగ్గించాలని, పాత చట్టం ఉపాధి హామీని అమలుచేసి 200 రోజుల పనిదినాలు, రోజు వేతనం రూ.600 చెల్లించాలని,కౌలు రైతులకు భూయజమానితో సంబంధం లేకుండా పంట రుణాలు, పంట నష్టపరిహారం చెల్లించాలనే ప్రధాన డిమాండ్లపై ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె చేయాలని 11 కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా 500 రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా నిర్ణయించాయని తెలిపారు.ఈ సమ్మెలో 45 కోట్ల మంది కార్మిక వర్గం పాల్గొననున్నారని, అలాగే ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించడం ద్వారా మోడీ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి,ఆశ,మిడ్డే మీల్స్,వివోఏ,భవన నిర్మాణ రంగాల నాయకులు లక్ష్మీ, చంద్రకళ, పార్వతి,గోపి,¯ ఎదకాపు,చందు, తదితరులు పాల్గొన్నారు.